రిలే నిరాహార దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి- గుడిపల్లి: మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో బోధనేతర సిబ్బంది గత 40 రోజులుగా తమకు రావల్సిన వేతన బకాయిల కోసం బోధనేతర సిబ్బంది సమ్మె చేస్తున్న విషయం విధితమే. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, నాలుగు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని శాంతియుతంగా నిరసన తెలిపినా అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడంతో 41వ రోజు సమ్మెలో భాగంగా గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, బకాయి జీతాలు చెల్లించాలని వర్సిటి బోధనేతర సిబ్బంది కోరారు.

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న బోధనేతర సిబ్బంది

భూ 'సారం' తెలపని పరీక్షలు

- తుప్పుపట్టిపోతున్న మినీ కిట్లు
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: **నేల సారానికి తగ్గట్టుగా ఏఏ పంటలు వేస్తే అధిక దిగుబడులు వస్తాయి.. ఏ ఎరువులు, పురుగుమందులు వాడాలి వంటి విషయాలను రైతులకు తెలియజేసి, నేల స్వభావాన్ని తెలుగుసుకుని రైతులు వ్యవసాయంలో పురోభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్దఎత్తును భూసార పరీక్షలు చేయాలని కోరింది. దీనికి కోసం సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలలను ఏర్పాటు చేయనున్నది.**

ఉమ్మడి జిల్లాలో డాక్టర్ వైఎస్సార్ సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలలు నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయడంతో పాటు జిల్లా స్థాయిలో కూడా ఏర్పాటు చేయాల్సి ఉంది. అయితే జిల్లాస్థాయి మినహా నియోజకవర్గ స్థాయిలో జిడి నెల్లూరు, పుంగనూరు, పలమనేరులో ఈ ప్రయోగశాలలు నిర్మాణ దశలో ఉన్నాయి. ఇక పూతలపట్లు, కుప్పంలో భూపరీక్షా కేంద్రాలు శంకుస్థాపనకు కూడా నోచుకోకపోవడంతో ఆ నియోజకవర్గాలోని రైతులు భూ పరీక్షలు చేయించడం లేదు. ఇదిలా ఉంటే క్షేత్రస్థాయిలోని సిబ్బంది భూపరీక్షలపై ఆసక్తి చూపకపోవడం, ల్యాబ్‌లు అందుబాటులో లేకపోవడంతో భూసార పరీక్షలు చేయించేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు భూసార మిని కిట్లు రైతు భరోసా కేంద్రాల్లో తుప్పుపట్టిపోతున్నాయి. భూసార పరీక్షల కోసం రైతులు ముందుకు వస్తున్నా వ్యవసాయశాఖ సిబ్బంది కుంటిసాకులతో క్షేత్రస్థాయిలో నమూనాలు సేకరించేందుకు రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏటా ఖరీఫ్, రబీ సీజన్లలో పంటల సాగుకు ముందు భూమి స్థితిగతులు తెసుకోవాలి, ఏటా ఒకే రంకం పంట సాగు చేస్తే ఆశించిన ఫలితాలు రావని వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు పలు సమావేశాల్లో రైతులకు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో ఆచరణకు ఇది నోచుకోవడం లేదు. ఏటా సాగు పెరుగుతున్నా దిగుబడి మాత్రం పెరగడం లేదు. ముందుగా భూసారం గురించి తెలుసుకుంటే పంట సాగు దిగుబడి బాగుంటుందని రైతులు ఆశిస్తున్నారు. దీని కోసం వ్యవసాయాధికారులు భూసారంలో ఏఏ దాతువులు లోపించాయి, పంట సాగుకు ముందే

ఏం చర్యలు తీసుకోవాలి, రైతులు ఎటువంటి శ్రద్ధ చూపాలి, పంట మార్పిడి వంటివి తెలియజేస్తే రైతులకు పంట సాగుకు తగిన దిగుబడి, లాభం వస్తుంది. జిల్లా ఇవేవి అమలు కావడం లేదు.

పరీక్షలు చేయాలంటే..

ఏటా రబీ పూర్తి అయిన తరువాత మే నెలలో మట్టి పరీక్షలు చేయించుకోవాలి. నీటి పారుదల సదుపాయం ఉన్నచోట ప్రతి ఐదు ఎకరాలకు ఓ నమూనా, మెట్ట ప్రాంతాల్లో 25 ఎకరాలకు ఓ నమూనా చొప్పున తీసి దగ్గరలోని భూసార పరీక్షా కేంద్రాలకు పంపాలి. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో మూడు ల్యాబ్‌లు నిర్మాణదశలో ఉండటంతో జిల్లా కేంద్రానికి మట్టి తీసుకురావడానికి రైతులు ఆసక్తి చూపడం లేదు. భూసార పరీక్షా కేంద్రాల్లోని ఫలితాలను గతంలో కార్డుల రూపంలో రైతులకు అందజేసేవారు. ఇందులో పరీక్షలు చేసిన భూముల్లో సూక్ష్మధాతువుల లోపాలు వాటిని పెంచడం ఎలా అన్న సూచనల ఉండేవి. ఎంతో కొంత మేలు జరిగే భూ సారపరీక్షలు తగ్గడంతో జిల్లాలో పంటల విస్తీర్ణం పెరుగుతున్నా పంట దిగుబడి ఆశించిన మేర రావట్లేదనే రైతులు, రైతు సంఘాల నేతల నుండీ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ లక్ష్యం మేరకు నియోజకవర్గానికి ఒక్కటి చొప్పున ప్రయోగశాలల నిర్మాణం పూర్తిచేసి రైతులను ఆదుకోవాలని రైతులు, రైతు సంఘాల నేతలు కోరుతున్నారు. రైతు భరోసా కేంద్రాలకు అందజేసిన భూసార పరీక్ష మినికిట్లు ఎందుకు పనికిరాకుండా తుప్పుపట్టిపోతున్నాయి. ఇప్పటికైనా భూసార పరీక్షలపై వ్యవసాయశాఖ అధికారులు దృష్టిపెట్టి రైతులకు మేలు చేయాలని పలువురు రైతులు కోతున్నారు.

అమూల్ చేతుల్లోకి విజయ

- అప్పనంగా 99 ఏళ్లు లీజుకు
- చేతులు దులుపుకున్న జగన్ సర్కార్

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

'మేం అధికారంలోకి రాగానే చిత్తూరు, రేణిగుంట సుగర్ ఫ్యాక్టరీలను పునరుద్ధరిస్తాం.. విజయ సహకార డెయిరీని విజయం వైపు నడిపిస్తాం' అని ప్రగల్భాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి, తీరా అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లకు 'అమూల్' చేతిలో 'విజయ'ను పెట్టేసి చేతులు దులుపుకున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 99 ఏళ్లు లీజుకు ఇచ్చేస్తూ బుధవారం జరిగిన క్యాబినెట్‌లో ఆమోదముద్ర వేశారు. లీజు ప్రాతిపదికన ఏడాదికి ప్రభుత్వానికి ఎంత చెల్లిస్తారన్నది గోప్యంగానే ఉంది.

గుజరాత్ రాష్ట్రానికి చెందిన అమూల్ కంపెనీ దేశవ్యాప్తంగా కోరలు చాస్తోంది. అయితే 'అమూల్ వస్తే తమిళనాడు డెయిరీలు మూతబడే అవకాశం ఉందని, నష్టాల్లో కూరుకుపోతాయి' అని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తిప్పి కొట్టారు.. అయితే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రం అందరికంటే ముందుగానే అధికారంలోకి వచ్చిన వెంటనే 'అమూల్'కు స్వాగతం పలికేశారు. చిత్తూరు, మదనపల్లిల్లో సహకార పాల డెయిరీలను పున్ణప్రారంభిస్తారన్న ఆశతో ఉన్న పాడిరైతులకు, కార్మికుల కళ్లల్లో కారం కొట్టారు. వాటి ఆస్తులన్నీ 'అమూల్'కు అప్పగించేశారు. చిత్తూరులో 28 ఎకరాల స్థలాన్ని అప్పనంగా అమూల్ చేతిలో పెట్టారు. క్యాబినెట్‌లో తీర్మానించకముందే చిత్తూరు జిల్లా సహకార కేంద్రం కార్యదర్శి వనజ నేతృత్వంలో యుద్ధప్రాతిపదికన జేసీబీలతో శుభ్రం చేశారు. క్యాబినెట్ ఆమోదం పొందిందని తెలియగానే అమూల్ డెయిరీకి అధికారికంగా అప్పగించనున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పాడి పరిశ్రమను నమ్ముకుని 32 ప్రైవేట్ డెయిరీలు ఉన్నాయి. వందలాదిమంది ఈ డెయిరీల్లో ఉపాధి పొంది ఉన్నారు. అదే అమూల్ పూర్తిస్థాయిలో పాలసేకరణ ప్రారంభిస్తే చిన్న చిన్న డెయిరీలన్నీ నష్టాల బాట పట్టే అవకాశం ఉందన్న దిగులు చిన్న, మధ్యతరగతి డెయిరీల యాజమాన్యంలో ఉంది.

ముగిసిన విజయ డెయిరీ కథ

1945లో చిత్తూరు - వేలూరు జాతీయ రహదారిలో 28 ఎకరాల్లో పాడి రైతుల సహకారంతో మూడువేల లీటర్ల పాల సేకరణతో చిత్తూరు విజయ సహకార డెయిరీ ప్రారంభమయ్యింది. అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లాలోని పాడి రైతులకు అండగా నిలుస్తూ 1980-90 మధ్య మూడు లక్షల లీటర్ల పాలను సేకరించి దేశంలో అతి పెద్ద రెండో సహకార డెయిరీగా అభివృద్ధి చెందింది. నెయ్యి అమ్మకం ద్వారానే టిటిడి నుంచి కోటి రూపాయల పైగా అమ్మకం జరిగేది. కోట్లాది రూపాయల టర్నోవర్‌తో లాభాల బాయటలో పయనిస్తున్న విజయ సహకార డెయిరీ పాడి రైతులకు ఎంతో అండగా ఉండేది. దాదాపు 400 మంది కార్మికులు డెయిరీలో వివిధ కేటగిరీల్లో పనిచేసేవారు. 2002, ఆగస్టులో విజయ డెయిరీ మూతబడింది. బుధవారం జరిగిన క్యాబినెట్‌లో అమూల్‌కు అప్పగించడంతో విజయ డెయిరీ కథ ముగిసిపోయినట్లే.

విజయ డెయిరీని అమూల్‌కు అప్పగించొద్దు
సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

చిత్తూరుఅర్బన్: చిత్తూరు సహకార డెయిరీ భూములను అమూల్‌కు కట్టబెట్టవద్దని సిపిఎం చిత్తూరు జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నదని జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ చిత్తూరు డెయిరీకి చెందిన 28.35 ఎకరాలను 99 ఏళ్లకు లీజు ద్వారా కట్టపెట్టాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించడం దారుణమన్నారు. రాష్ట్రంలో సహకార డెయిరీలను బలోపేతం చేసి అటు పాడిరైతులకు ఇటు వినియోగదారులకు మేలు చేయాల్సిన ప్రభుత్వం ఏకంగా డెయిరీ స్థిరాస్తులను అమూల్‌కు అప్పగించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని డిమాండ్ చేశారు.

వాడ గంగరాజు

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

సిపిఎం ధర్నా

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- యాదమరి: మండలంలో గుడియాత్తం రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గురువారం కాశిరాల వద్ద రోడ్డుపై సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.సురేంద్రన్ మాట్లాడుతూ గత 15 రోజులు ముందు రోడ్డు మరమ్మతు చేపట్టాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో తహాశీల్దార్‌కు, ఎంపీడీవోకు విన్నవించడం జరిగిందని వెంటనే మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చారని, మండల సమావేశంలో కూడా సభ్యులందరూ డిమాండ్ చేయగా స్థానిక శాసనసభ్యులు వారం రోజుల్లో రోడ్డు పనులు చేపడతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి రెండు వారాలు అవుతున్న ఇప్పటివరకు రోడ్డు పనులు చేపట్టకపోవడం దుర్మార్గమన్నారు. రెండు సంవత్సరాలుగా ప్రజలు దుమ్ము, దూళితో నానా అవస్థలు పడుతున్నారని మహిళలు, పిల్లలు, ముసలి వాళ్లు అనారోగ్యాన్ని గురవుతున్నారని తెలిపారు. రాత్రుల్లో గుంతలమైమన్న రోడ్డు తెలీక కనపడక అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, పలువురు చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయన్నారు. ప్రజలు ప్రాణాలతో చెలగాటమాడకుండా ఇప్పటికైనా రోడ్డు మరమ్మతులు చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన ఉదతం చేస్తామని హెచ్చరించారు. దాదాపు 100 గ్రామాల ప్రజలు ఈరోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రజా ప్రతినిధులకు ఎందుకు ఈ సమస్య ఎందుకు కనపడంటం లేదో అర్థం కావడం లేదన్నారు. కాంట్రాక్టర్లు కమిషన్ల కోసం ఆలస్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులఈ స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజేష్ ప్రజలు పాల్గొన్నారు.

టిడిపి నాయకుల నిరసన

'గడప గడపకు మన ప్రభుత్వం' లో వెనుదిరిగిన ఎమ్మెల్యే

గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని మొగలివారిపల్లి గ్రామంలో ఎమ్మెల్యే ఎమ్మెస్.బాబు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై ప్రజలు సంతప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొందరు అపోహాలకు పోయి వ్యతిరేకంగా ప్రవర్తించడం చాలా బాధాకరమన్నారు.

గడప గడపకు మన ప్రభుత్వాన్ని అడ్డుకున్న టిడిపి

మండంలోని మొగిలివారిపల్లి గ్రామంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు పాల్గొన్నారు. అయితే కునిగ్రామంలోకి ప్రవేశించగానే అక్కడి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అడ్డుకున్నారు. గ్రామంలో టిడిపి తోరణాలు, జెండాలు కట్టి నిరసన తెలిపారు. అంతేకాకుండా స్థానిక వినాయకుడి గుడిలోని మైక్ ద్వారా సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ పాటలను పెట్టారు. దీంతో వైసిపి నాయకులు పాటలు వెంటనే అపాలని టిడిపి శ్రేణులపైకి ఘర్షణకు దిగారు. అయినప్పటికీ వినకపోవడంతో పోలీసులు జ్యోకం చేసుకుని టిడిపి నాయకులను వారించి పాటలను ఆపించారు. దీంతో ఎమ్మెల్యే ఆ గ్రామంలో పర్యటించకుండానే వెనుదిరిగారు.

అభివృద్ధి అంటే ఏమిటో చూపించాం: మంత్రి పెద్దిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి- పుంగనూరు: పుంగనూరు నియోజకవర్గంలో అభివద్ధి అంటే ఏమిటో.. ఎలా ఉంటుందో అని చేసి చూపించమని రాష్ట్ర విద్యుత్, అటవీ భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మండల తహశీల్దార్ కార్యాలయాల నూతన భవనాలు 2.60కోట్ల రూపాయలతో నిర్మించగా వాటిని గురువారం ప్రారంభించారు. ఈసమావేశానికి ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. మంత్రి మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గాన్ని 30ఏళ్లుగా ఒకే కుటుంబం ఏలిందని, అయితే అభివద్ధి మాత్రం శూన్యమన్నారు. నాలుగేళ్లుగా నియోజకవర్గంలో అభివద్ధి అనేది ఎలా ఉంటుందో చేసి చూపించాను అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అందరూ ఆదరించాలన్నారు. 30 ఏళ్లు లేని అభివద్ధిని నాలుగేళ్లలో పూర్తిస్థాయిలో అభివద్ధి చేశామని చెప్పారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు ప్రాజెక్టులు ఇస్తే టిడిపి అవి కుట్రపూరితంగా అడ్డుకుంటుందని ఆరోపించారు. కేంద్ర నిధుల నుండి ఎంపీ మిధున్ రెడ్డి 50కోట్లు మంజూరు చేయించారని ఆనిధులతో పట్టణంలోని ఎంపీటీ రోడ్డును విస్తరణ ఆధునీకరణ చేయనున్నట్లు చెప్పారు. మంత్రి నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించి పలు ప్రారంభోత్సవాలు భూమి పూజ పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చిత్తూరు ఎంపి ఎన్.రెడ్డప్ప, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, టిటిడి పాలకమండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, ముడా ఛైర్మన్ ఎన్.వెంకట్‌రెడ్డి యాదవ్, రాష్ట్ర జానపద కళల అభివద్ధి ఛైర్మన్ నాగభూషణం, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పెద్దిరెడ్డి, ఎంసి ఛైర్మన్ అమరనాథ రెడ్డి, ఛైర్మన్ నాగరాజురెడ్డి, చంద్రారెడ్డి యాదవ్, తహశీల్దార్ సీతారాం, ఎంపీడిఓ నారాయణ, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణాలకు భూమిపూజ చేసిన మంత్రి పెద్దిరెడ్డి

సోమల: మండల కేంద్రమైన సదుంలోని ఇందిరమ్మ కాలనీ వద్ద నూతనంగా నిర్మించ తలపెట్టిన పశుసంవర్ధక, పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణాల కోసం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం భూమిపూజ చేశారు. రూ.8కోట్ల నిధులతో పాలిటెక్నిక్ కళాశాల పరిపాలన భవనం, బాలుర, బాలికల వసతి గహాలు నిర్మించనున్నామని, రెండు సంవత్సరాల డిప్లమో కోర్స్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఆ తర్వాత సదుం, సోమల ప్రధానమార్గంలో గార్గేయ నదిపై నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ను, రూ.10లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుదీకరణ పనులను మంత్రి ప్రారంభించారు. ఎంపీ రెడ్డప్ప, తంబళ్లపల్లె శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు, పజాప్రతినిధులు పాల్గొన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

మండల కేంద్రమైన సదుం వైయస్సార్ కాలనీ వద్ద జరిగిన భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మండలంలోని పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. మార్తూరివారిపల్లెకు చెందిన చిన్నపాపకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.లక్ష 50వేలను, తిమ్మానాయనపల్లికి చెందిన అమరావతమ్మకు రూ.లక్ష 70 వేలు, జంగంపల్లికి చెందిన నాగరాజుకు రూ.38 వేలు, భయ్యారెడ్డిగారి పల్లెకు చెందిన చలపతికి రూ.35వేల రూపాయల చెక్కును మంత్రి పెద్దిరెడ్డి అందజేశారు. జడ్పిటిసి సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, సర్పంచ్ ఉషారాణి, ఎంపీడీవో వరప్రసాద్, తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నేరాల అదుపులో పోలీసు పాత్ర కీలకం: డిఐజి

జిల్లా నేరసమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిఐజి అమ్మిరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నేరసమీక్షా సమావేశానికి విచ్చేసిన అనంతపురం రేంజ్ డిఐజి ముందుగా జిల్లా సాయుధదళం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. డిఐజిగా భాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారి జిల్లాకు వచ్చిన డిఐజికి జిల్లా భౌగోళిక స్థితిగతులు, పోలీస్‌స్టేషన్లు, సిబ్బంది వివరాలు, శాంతి భద్రతలు, పెండింగ్ కేసుల వివరాలు, పోలీసులు పనితీరు, జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తీసుకున్న చర్యలు, తదితర అంశాలు గురించి ఎస్పీ వివరించారు. జిల్లాలో ఫోక్సో కేసులు, మహిళలకు సంబంధిత కేసులు, రోడ్డు ప్రమాదాలు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు మొదలైన కేసులు అరికట్టే విధంగా ప్రతిఒక్కరూ కషి చేయాలని డిఐజి జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశాలు జారి చేశారు. పెండింగ్ కేసులను హేతుబద్ధంగా విశ్లేషించి తగ్గించాలని సూచించారు. పోలీస్‌స్టేషన్‌లను ఆశ్రయించే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, సున్నితమైన భాషతో మాట్లాడాలని, వారితో మమేకమై సమస్యలను ఓపికగా విని, ఫలితంగా బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం కలిగించాలన్నారు. మహిళలు, బాలికలు, చిన్నారుల ఫిర్యాదులు అందిన వెంటనే ప్రతిస్పందించి వెంటనే తగుచర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో పోలీస్ స్టేషన్ పరిధిలలో రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక దష్టి సారించి తగుచర్యలు తీసుకోవాలని, బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం, విజిబుల్ పోలీసింగ్, పెట్టీ కేసులు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ పై దష్టి సారించాలన్నారు. తద్వారా నేరాల అదుపుకు దోహదపడుతుందని తెలియజేశారు. దొంగతనం, ప్రాపర్టీ, సైబర్ నేరాల కేసుల చేధించడానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిఒసిఎస్ఒ చట్టం, సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించాలన్నారు. అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ సుధాకర్, అడిషనల్ ఎస్‌పి శ్రీలక్ష్మీ, ఎస్‌బి డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, 2 సబ్‌డివిజన్ పోలీసు అధికారులు, డిఎస్పీలు, సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రామకుప్పం ఎంపీపీ ఎన్నిక మరోమారు వాయిదా..!

ప్రజాశక్తి - రామకుప్పం: మండల ప్రజాపరిషత్ ఎంపీపీ, రెండవ వైస్‌ఎంపీపీ ఎన్నికలు వాయిదా పడినట్లు ఎన్నికల అధికారి పురుషోత్తం తెలిపారు. గురువారం మండల కార్యాలయసమావేశ భవనంలో ఈ ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాటు చేశారు. మండలంలోని 17ఎంపీటీసీ సభ్యులు ఎవ్వరు హాజరు కాకపోవడం, ఖాళీగా కుర్చీలు దర్శనం ఇవ్వడంతో వాయిదా పడిందన్నారు. నాలుగుసార్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహించడం జరిగిందన అన్నారు. సంవత్సరం ఆరు నెలల ఆకందగానపల్లికి చెందిన శాంతకుమారి ఎంపిపిగా ఉంటూ అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఉన్నతాధికారులు అప్పటి నుండి వైస్ ఎంపిపిగా ఉన్న సుబ్రహ్మణ్యంకు ఎంపిపిగా బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల నిర్వహణకు ఎస్ఐ.కష్ణయ్య, సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాధాకష్ణ, పోలీస్ సిబ్బంది, మండల పరిషత్ అధికారులు పాల్గొన్నారు.

రేపు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈనెల 10వ తేదీన ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 10.30గంటలకు నిర్వహించే ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధి సర్వసభ్య సమావేశానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ప్రభాకర్‌రెడ్డిని ఆదేశించారు. మంత్రులకు, ఎంపీ, ఎంఎల్‌సీ, ఎమ్మెల్యేలకు, సభ్యులకు ముందస్తు సమాచారాన్ని చేరవేయాలన్నారు. ఈ సర్వసభ్య సమావేశంకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి, జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖామంత్రి ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర అటవీ, విద్యుత్, పర్యావరణ శాస్త్రసాంకేతిక భూగర్భ గనులశాఖ మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక, యువజనాభివద్ధిశాఖ మంత్రి ఆర్‌కె.రోజా, రాజంపేట, చిత్తూరు, తిరుపతి పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎన్.రెడ్డప్ప, ఎం.గురుమూర్తి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా పరిధిలోని శాఖల జిల్లా అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశంకు హాజరుకావాలని ఆదేశించారు.

రుణాలందిస్తాం... ఇళ్లు కట్టుకోండి..

ఇళ్ల నిర్మాణంపై మహిళతో మాట్లాడుతున్న నగర కమిషనర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న హౌసింగ్ కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని లబ్ధిదారులు పక్కా గహాలు నిర్మించుకోవాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం నగరపాలక సంస్థ 47వ వార్డు పరిధిలోని లబ్ధిదారులతో కమిషనర్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జగనన్న హౌసింగ్ కాలనీలో ఇంటి స్థలాలు పొంది పునాదులు పూర్తిచేసిన లబ్ధిదారులు మిగిలిన గహ నిర్మాణాన్ని జూలై నెలాఖరుకు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు అదనంగా రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. 47వ వార్డు పరిధిలో 56 మంది లబ్ధిదారులకు అక్కడికక్కడే రుణాలు మంజూరు చేయడానికి చర్యలు తీసుకున్నారు. రుణాలు పొందిన వారంతా సత్వరం గహనిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జ్ఞాన జగదీష్, హౌసింగ్ ఏఈ శ్రీధర్, సీఎంఎం గోపి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, వార్డు కార్యదర్శులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఏటా నిర్వహించే తిరునాళ్ల నిలుపుదల

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రతి ఏడాది నిర్వహించే ముత్యాలమ్మ గుడి తిరునాళ్లను నిలిపి వేయడం పట్ల గ్రామస్తులు ఆందోళనబాట పట్టారు. గురువారం చిత్తూరు నగరంలోని తేనెబండ ముత్యాలమ్మ గుడి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు కుమరేష్, మురళి, ఏకాంబరం, శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిఏడాది వైశాక మాసం మూడవ శుక్రవారం ముత్యాలమ్మ దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భాగంగా కొండ చుట్టూ తిరునాళ్లు నిర్వహిస్తారని తెలిపారు. దీనికి సంబంధించి వారం ముందుగానే బండారు (దండోరా) కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. కానీ ఈ ఏడాది ఈ తిరునాలకు సంబంధించి ఎటువంటి ప్రక్రియ చేపట్టలేదని, ఆలయ ఈవో తిమ్మారెడ్డిని అడుగగా దీనికి సంబంధించి ఆలయ ధర్మకర్త తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఆలయ ధర్మకర్త యుగంధర్ బాబును అడగగా మాట దాటవేస్తున్నారని స్పష్టత ఇవ్వడం లేదని గ్రామస్తులు వాపోయారు. తరతరాలుగా వస్తున్న ఈ ఆచారాన్ని నిలిపివేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయ ధర్మకర్త కార్యనిర్వణాధికారి నడుచుకుంటున్నారని ఆరోపించారు. తక్షణం దేవదాయ శాఖ అధికారులు దీనిపై విచారణ చేపట్టి తిరుణాల జరిపించే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న కుమరేషన్

'ఒడిస్సా' పాపం బీజేపీదే..!

● రైల్వేల ప్రైవేటీకరణే ప్రమాదానికి కారణం ● మీడియాకు 'సంకెళ్లు' జగన్ అవివేకం
● మాజీ కేంద్ర మంత్రి చింతామోహన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ఒడిస్సా రైలు ప్రమాదంలో వందల మంది పేదల ప్రాణాలను బలి తీసుకున్న పాపం కేంద్రంలోని బీజేపీదేనని మాజీ కేంద్రమంత్రి చింత మోహన్ ఆరోపించారు. రైల్వేల నిర్వహణ కేంద్రం కాకుండా ప్రైవేటు పరం చెయ్యడంతోనే ఈ ఘోర ప్రమాదానికి కారణమైందని ఉద్ఘాటించారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఒడిస్సా ఘటన మనసుల్ని తొలిచి వేస్తుందని.. రక్తపు ముద్దలైన పేదల మతదేహాలను చూసి హదయం బరువెక్కి పోతుందని విచారం వ్యక్తం చేశారు. ఈ పాపం ముమ్మాటికి మోడీ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఒడిస్సా రైలు ప్రమాదంలో మతులకు, క్షతగాత్రులకు తక్షణ పరిహారం అందజేయడమే కాకుండా, ఒడిస్సా రాష్ట్రానికి, దేశానికి మోడీ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రైల్వేలో ఖాళీగా ఉన్న మూడు లక్షల పోస్టులను భర్తీ చేయకపోవడం, సిగ్నల్ వ్యవస్థలోనూ 50 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉండటం, చాలా చోట్ల అవుట్సోర్సింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తుండటంతో తరచూ రైలు ప్రమాదాలకు కారణమవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒడిస్సా ఘటనలో మతి చెందిన వారి మతదేహాలకు సాంప్రదాయ రీతిలో అంత్యక్రియలు నిర్వహించకుండా రాత్రికి రాత్రే లారీలల్లో తీసుకెళ్లి పూడ్చి పెట్టడం హేయమైన చర్యని మండిపడ్డారు. మోదీ తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివద్ధి సున్నా అని, నిరుద్యోగం, ఆకలి, నిత్యావసర ధరలు పెరిగిపోయాయే తప్ప.. దేశానికి ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే జగన్ ప్రభుత్వం మీడియాపై నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. శైలజ కిరణ్‌పై సిఐడి వ్యవహరిస్తున్న తీరే ఇందుకు నిదర్శనమన్నారు. తప్పొప్పులు చూపేందుకే మీడియా ఉందని, వాటిని సరిదిద్దుకోకుండా మీడియాకే సంకెళ్లు వేయాలని చూడటం అవివేకమన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. మీడియా, ప్రతిపక్షాల గొంతు నొక్కడం జగన్ తరం కాదన్నారు. సీఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబు అమిత్‌షా కు రెండు జేబుల్లాంటోళ్లని, ఆ ఇద్దరు రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రానికి తాకట్టు పెట్టేశారని ధ్వజమెత్తారు. కర్ణాటక ఫలితాలతో దేశంలో మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి మొదలైందని, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సైతం కాంగ్రెస్ పుంజుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఏపీ, తెలంగాణలో అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజలకు సుపరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రావణన్, ఎస్సీ,ఎస్టీ సెల్ జిల్లా కన్వీనర్ కూలి రవి, తిరుపతి సిటీ ప్రెసిడెంట్ గోపి, యూత్ ప్రెసిడెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించండి

ప్రజాశక్తి- కార్వేటినగరం : కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్‌సి)లో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎంపీపీ ఆర్.లతబాలాజీ అన్నారు. గురువారం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వైసీపీ నాయకురాలు గిరిజమ్మను పరామర్శించారు. ఆరోగ్యం పరిస్థితిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే వాళ్ళు అందరూ నిరుపేదలని అలాంటి వారికి మంచి వైద్యం అందించాలని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ భాగ్యలక్ష్మి తరచూ పర్యవేక్షిస్తూ పేషంట్లకు ట్రీట్మెంట్ అందిస్తున్నామని తెలిపారు. బెడ్లపై పిల్లోస్ ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బంది ఎంపీపీకి తెలిపారు. ఎంపీపీ వెంట మండల కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, ఎకంబరం, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ఇన్‌చార్జి థామస్‌కు ఘనస్వాగతం

ప్రజాశక్తి- కార్వేటినగరం: జిడి నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి థామస్‌కు ఘనస్వాగతం లభించింది. తొలిసారిగా ఆయన నియోజకవర్గంలోకి అడుగుపెట్టడంతో కొల్లగుంట చెక్‌పోస్టు వద్ద తెలుగు తమ్ములు డాక్టర్ థామస్‌కు పూలవర్షంతో స్వాగత పలికారు. అనంతరం కొల్లగుంట చర్చ వద్ద డాక్టర్ థామస్ ప్రత్యేక ప్రార్థనలు చేసి తన సొంతగ్రామమైన అల్లగుంటలోని తల్లి వద్ద ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కష్ణాపురం గ్రామంలో మాజీ ఎంపీపీ రాష్ట్ర రైతు ప్రచార కార్యదర్శి జనదన రాజు, పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్‌లను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ జిడి నెల్లూరు ఇన్చార్జిగా నియమించినందుకు నారా చంద్రబాబు నాయుడు, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, జిల్లా పులివర్తి నానికి కతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో పరిశ్రమ ఏర్పాటుకు కషి చేస్తానన్నారు. ఈసారి టిడిపి గెలుపు కోసం అందరూ సైనికుల్లా పనిచేయాలని, అందర్నీ కలుపుకొని పోతున్నామన్నారు. కార్యక్రమంలో చిట్టిబాబు నాయుడు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్, కార్యదర్శి రాజేంద్రరెడ్డి, బీసీ సంఘం అధ్యక్షులు రవియాదవ్, సీనియర్ నాయకులు వాసుదేవరెడ్డి, యుగంధర్, రవీంద్ర మోహన్, మురళి పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మొదటిసారిగా నియోజకవర్గంలో గురువారం ప్రవేశించిన ఇన్‌ఛార్జి డాక్టర్ థామస్‌కు కార్వేటినగరం మండలం పళ్ళిపట్టు క్రాస్‌లో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పి.మోహన్ మురళి, మీడియా కోఆర్డినేటర్ కిషన్ చందు ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. టిఎన్‌టియుసి అధ్యక్షులు బాబు నాయుడు, పోటుగారి గంగయ్య, సుధాకర్ రెడ్డి, శ్రీ రాములురెడ్డి, బియ్యం రవి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- నగరి: నగరి పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పుష్పాంజలి అయ్యప్ప శబరిమల సేవాసంఘం వారు నిర్వహించిన ఉచిత కంటి, గుండె సంబందిత పరీక్షల శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం నిర్వహించిన ఈ శిబిరం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగింది. సుమారు వంద మందికి ఈసీజీ, 150 మందికి ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. కంటి వైద్యపరీక్షలలో 20 మందిని ఆపరేషన్ నిమిత్తం ఎంపిక చేశారు. శబరిమల అయ్యప్ప ఆలయ మేల్‌సాంతి (అర్చకులు) ఈ వైద్యశిబిరానికి విచ్చేసి నిర్వాహకులను ఆశీర్వదించడం ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస కదిర్, చిత్తూరు జిల్లా అధ్యక్షులు గూడువాంజేరి మూర్తి, కౌన్సిలర్లు మోహన్‌రాజ్, దయానిధి, మునికష్ణారెడ్డి, స్థానిక అయ్యప్ప సేవాసంఘ సభ్యులు పాల్గొన్నారు.

క్యాబినెట్ నిర్ణయాలపై హర్షం

ప్రజాశక్తి- పలమనేరు : ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీసుకొన్న పలు నిర్ణయాలు పట్ల పలమనేరు ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్‌ల సర్వీస్ సెంటర్ సమన్వయ కమిటీ హర్షం వ్యక్తం చేసింది. గురువారం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన కమిటీ సమావేశంలో కన్వీనర్ ఎన్.సోమచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోకుండా ఉంటున్న సమస్యలకు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చూపడం శుభపరిణామమన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయడం, గడువుకు ముందే 12వ పిఆర్‌సీకి ఆమోదం తెలపడం, వివిధ విభాగాలలో 6840 కొత్త పోస్టుల భర్తీకి నిర్ణయించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైసిపి అనుబంధ బిసి విభాగం నాయకులు టికె.షన్ముగం, పట్టాభి, ఏఆర్.కుమార్, రోషణ్ ఆలీ, సూర్యప్రతప్, రమేష్, వెంకటముని పాల్గొన్నారు.

ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ప్రభుత్వ పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుల తమ పాఠశాల పరిధిలోని పిల్లలకు అవసరమైన బియ్యం, రాగిపిండి, బెల్లం ఇతర వస్తులను తమ పరిధిలోని చౌకదుకాణాల్లో ఈనెల 9వ తేదీ శుక్రవారం లోపు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి విజయేంద్రరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాఠశాలల ప్రారంభం తరువాత మధ్యాహ్న భోజనానికి అవసరమయ్యే బియ్యం, పప్పు ఇతర వస్తువులు సిద్ధంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. చౌకదుకాణాల నుండీ తీసుకున్న సరుకుల వివరాలు ఐఎంఎంఎస్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ప్రధానోపాధ్యాయులను కోరారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి -సోమల: గ్రంథాలయాలలోని పుస్తకాలను విద్యార్థులు చదివి అందులోని సారాంశాన్ని అర్థం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఇందు కోసం గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ కార్యదర్శి లావణ్య కోరారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయ శాఖను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. వేసవి విడిది శిబిరంలో విద్యార్థులు పాల్గొని పుస్తకాలను చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారి రామకష్ణ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీ నరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: మండలంలోని కమ్మనపల్లిలో గురువారం కోలాహలంగా శ్రీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు. కమ్మనపల్లె గ్రామపొలిమేరలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం వేదపండితుల మంత్రోచరణల మధ్య అర్చకులు మురళీధరా చార్యులు, సుధాకర్‌స్వామి ఉదయం స్వస్తి పుణ్యాహవచనం, నవగ్రహ పూజలు, హోమం కొనసాగింది. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి విగ్రహ ప్రతిష్ట శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా ధ్వజారోహణం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని చెంచుగుడి గ్రామంలో శ్రీదౌపది సమేత ధర్మరాజుల వారి దేవస్థానంలో ఉభయదాతలుగా తిరుమలయపల్లి పంచాయతీ ఎంపిటిసి హరివిజయ శేఖర్ రెడ్డి వ్యవహించారు. ఆలయ ధర్మకర్తలు పూలపట్టాభిరెడ్డి, పూల వెంకటరమణారెడ్డి, పూల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ధ్వజారోహణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి మునిచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ మొగులయ్య, భక్తులు పాల్గొన్నారు.

నాగలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్: శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం కంప్యూటర్ సైన్స్ పరిశోధక విద్యార్థిని టంగుటూరి నాగలక్ష్మికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షలు నియంత్రణ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కంప్యూటర్ సైన్సు ఆచార్యులు డాక్టర్ ఎస్. జ్యోతి పర్యవేక్షణలో 'తక్కువ చోటులోనే ఎక్కువ సమాచారాన్ని సురక్షితంగా పంపించడం కోసం నెట్వర్కుకి ఏ విధంగా శిక్షణను ఇవ్వాలి' అనే అంశంపై పీహెచ్.డి. సిద్ధాంతగ్రంథానికి విశ్వవిద్యాలయానికి సమర్పించినట్లు వెల్లడించారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మహి.) కంప్యూటర్ సైన్సు అధ్యాపకురాలు టంగుటూరి నాగలక్ష్మికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వల్లూరు నీరజ అభినందనలు తెలిపారు. ఒకవైపు కళాశాలలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే విజయవంతంగా పీహెచ్.డి. పట్టంకోసం పరిశోధన పూర్తిచేసిన నాగలక్ష్మిని ప్రిన్సిపల్, కళాశాల అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది అందరూ అభినందించారు.

పేదలకు అండగా 'వెందోటి'

బాలాయపల్లి : పేదలకు అండగా ఉంటానని జయంపు సహకార సంఘం అధ్యక్షుడు వెందోటి కార్తీక్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని జయంపు గ్రామంలో ఇటీవల ఒంటెలా వెంకటేశ్వర్లు వడ దెబ్బతో మృతి చెందారు. అతని భార్య ఒంటెల అంకమ్మకు వైయస్సార్ బీమా పథకంలో తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను అందజేశారు.

హెలికాప్టర్ జాయ్ రైడ్

ప్రజాశక్తి -తిరుపతి అర్బన్ : చంద్రగిరి, తిరుపతి అందాలను వీక్షించే విధంగా ఏరోడాన్ హెలీ చాప్టర్ సంస్థ జాయ్ రైడ్ పేరుతో హెలికాప్టర్ పర్యటనకు చర్యలు చేపట్టిందని ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఏఆర్ పోలీస్ గ్రౌండ్ వేదికగా సంస్థ నిర్వాహకులతో కలిసి మోహిత్ రెడ్డి హెలీకాప్టర్ జాయ్ రైడ్ బ్రోచర్, బుకింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తులతో పాటు చంద్రగిరి, తిరుపతి ప్రజల కోసం అందుబాటులోకి వచ్చిన హెలికాప్టర్ జాయ్ రైడ్ ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అత్యవసర సేవలకు సహకారం అందించే ఏరోడాన్ హెలీ చాప్టర్ సంస్థ సరికొత్తగా హెలీకాప్టర్ పర్యటనను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింన్నారు. తిరుపతి కేంద్రంగా శాశ్వత స్టేషన్ ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈనెల 16 నుంచి 19వ తేదీ వరకు నాలుగు రోజులు పాటు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లు తెలిపారు. తిరుపతి ఎస్పీ కార్యాలయ మైదానం నుంచి బయలు దేరి చంద్రగిరి కోటను చుట్టి తిరిగి మైదానం చేరుకుంటుందన్నారు. ఇందుకు ఒక్కొక్కరికి రూ.6 వేలు రుసుం నిర్ధారించినట్లు వెల్లడించారు. ఒక్కో రైడ్ లో 5 మంది మాత్రమే ప్రయనించగలరని తెలియజేశారు. హెలీకాప్టర్ జాయ్ రైడ్ బుకింగ్ కోసం 9384848441ను సంప్రదించ వచ్చని సూచించారు. ఈ నాలుగు రోజులు జాయ్ రైడ్ విజయవంతమైతే తిరుపతి టు చెన్నై జాయ్ రైడ్ ఏర్పాటు ఆలోచన కూడా ఉందని పేర్కొన్నారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అడిగళ్లూరు అమ్మమోల్ మరత్తురు శక్తి అమ్మ 83వ పుట్టిన రోజును పురస్కరించుకొని గురువారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో చిత్తూరు జిల్లా ఓంశక్తి భక్తుల సంఘం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు సరిత శంకర్ బాబు మహిళలకు కుట్టు మిషన్లు, వంటపాత్రలు, సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో 500మంది ఓం శక్తి భక్తులు పాల్గొన్నారు. ఆర్ముగంరెడ్డి, గిరిజ, బాల, నాగయ్య, వెంకటేశ్, వీరా స్వామిలు పాల్గొన్నారు.

ఘనంగా మొగసాల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ పరిశీలకులు మొగసాల కృష్ణమూర్తి జన్మదిన వేడుకలను గురువారం నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆయను పుష్పగుచ్చాలు అందించా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలు ఎంపిపి మొగసాల రెడ్డప్ప పర్యవేక్షణలో జరిగాయి. రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కృష్ణమూర్తి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జెడ్‌పి ఛైర్మన్ శ్రీనివాసులు, పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ, పలమనేరు, వికోట, గంగవరం, పెద్దపంజాణి, మండలాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

ప్రజాశక్తి- పలమనేరు: కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ గురువారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ 2014 జూన్ 2 నాటికి ఐదేండ్లు నిండిన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ కేబినెట్ నిర్ణయం వేలాది మంది ఉద్యోగులను తీవ్ర నిరాశకు గురి చేసిందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) డిమాండ్ చేస్తున్నదన్నారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తేవడాన్ని గతంలోనే అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించాయని, ఓపిఎస్‌ను పునరుద్ధరించాలని వారి డిమాండ్ దానికి బదులుగా ఉద్యోగులపై బలవంతంగా జిపిఎస్‌ను రుద్దడం సరికాదని అన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయాలని, పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా పోకుండా ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు ఉద్యోగ సంఘాలతో చర్చలు జరపాలని కోరారు.

శ్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కోట : కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామంలోని శ్మశానవాటికలో పంచాయతీ ఆధ్వర్యంలో పలు అభివద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వైకాపా యువ నాయకులు నేదురుమల్లి హరీష్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంలో విశ్రాంతి గది, కట్టెలతో ఖననం చేసేందుకు వెసులుబాటు కల్పించారు. సూళ్లూరుపేటలో నివాసముంటున్న నెల్లూరుపల్లి కొత్తపాలెం వాస్తవ్యులు శ్రీనివాసులు రెడ్డి, జనార్దన రెడ్డి లు గ్రామాభివద్ధిలో భాగంగా లక్షా తొంబై వేల రూపాయల ధాతృత్వాన్ని అందించారు. మండల పరిషత్ నిధుల నుంచి రెండు లక్షల రూపాయలను కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భవాని, నాయకులు పెనుబోలు శ్యామ్ ప్రసాద్ రెడ్డి, కట్టా శంకర్ రెడ్డి, నేదురుమల్లి హరిప్రసాద్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు ఎస్వీసెట్‌లో యువజనోత్సవాలు

తతప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నెహ్రూ యువకేంద్రం నేతృత్వంలో శుక్రవారం స్థానిక ఎస్‌విసెట్ ఇంజనీరింగ్ కళాశాల్లో జిల్లాస్థాయి యువఉత్సవ్ కార్యక్రమం నిర్వహించన్నుట్లు జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్.రెడ్డెప్ప పాల్గొనున్నట్లు తెలిపారు. చిత్రలేఖనం, ఫోటోగ్రఫీ, నత్యం, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొనాలి అనుకునే వారు ఈనెల 9వ తేదీన ఎస్వి సెట్ కళాశాలకు వచ్చి తమ దరఖాస్తును ఉదయం 9.30గంటల లోపు ఇవ్వాలన్నారు. పోటీలలో మొదటి మూడు స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. 15 నుండి 29 సంవత్సరాల లోపు ఉండే చిత్తూరు జిల్లా యువతీ యువకులందరూ ఈ పోటీలకు అర్హులని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 08572- 241317 నంబరు సంప్రదించాలని తెలిపారు.

ఉరి వేసుకొని రాజస్థాన్ వాసి మృతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాజస్థాన్ నుంచి పొట్టకూటి కోసం వచ్చిన కార్పెంటర్ చగ్నారామ్ సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చిత్తూరు నగరంలోని మిట్టూరులో చోటు చేసుకుంది. గురువారం రాత్రి భోజనం తరువాత తన గదికి వెళ్లి పడుకున్న చెగ్నరామ్ శుక్రవారం ఉదయం తలుపు తెరవకపోవడంతో అనుమానంతో బలవంతంగా తలుపులు తెరిచి చూడగా ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందిన్నట్లు గుర్తించిన మృతుడి భార్య పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న వన్‌టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన

45 మందికి జరిమానా

ప్రజాశక్తి- పలమనేరు: పట్టణంలో గురువారం ఆంజనేయ స్వామి గుడి, నాగమంగళం, గుడియాత్తం రోడ్డు సర్కిల్ ప్రాంతాల్లో పోలీసు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహించారు. సిఐ చంద్రశేఖర్, ఎస్ఐ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క వాహనదారుడు విధిగా హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనాలు నడపాలన్నారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ వాహనాల ధ్రువపత్రాలు కలిగి ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇప్పటివరకు 45 మందికి రూ.130ల చొప్పున జరిమానా విధించడం జరిగిందన్నారు.

నడిరోడ్డుపై కారు దగ్ధం

ప్రజాశక్తి- నగరి: రోడ్డుపై ప్రయాణిస్తున్న కారు అకస్మాత్తుగా మంటల్లో దగ్ధమైన సంఘటన నగరి పట్టణం బాలాజీ గోల్డెన్ సిటీ ముఖద్వారం ఎదుట చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే చెన్నై రాయపేటకు చెందిన సుందరరాజ్ తన కుటుంబ సభ్యులు నలుగురిని తీసుకొని డస్టర్ కారులో గురువారం ఉదయం తిరుమలకు బయలుదేరాడు. మార్గమధ్యంలో నగరి బైపాస్‌రోడ్డులో ప్రయాణిస్తుండగా ఇంజన్ బ్యానెట్ నుంచి పొగలు వచ్చాయి. బ్రేక్‌వేసినా ఆగకపోవడంతో హ్యాండ్ బ్రేక్‌తో ఎలాగో ఆపిన సుందరరాజ్ బ్యానెట్ వద్దకు వెళ్లి తెరిచే ప్రయత్నం చేశాడు. ఎంతకూ అది రాకపోవడంతో పాటు లోపలనుంచి పొగలు ఎక్కువగా వచ్చాయి, దీంతో సుందరరాజన్ కుటుంబసభ్యులు కారు నుంచి దిగి పరుగులు తీస్తూ దూరంగా వెళ్లిపోయారు. వారు ఊహించినట్లే కారు బ్యానెట్ నుంచి వచ్చిన మంటలు డీజిల్ ట్యాంకుకు అంటుకోవడంతో ఒక్కసారిగా కారునుంచి పెద్దఎత్తున మంటలు వచ్చాయి. అందరూ చూస్తుండగానే కారు మంటల్లో కాలిపోసాగింది. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి విచ్చేసి మంటలను అదుపుచేశారు. అయితే అప్పటికే కారు పూర్తిగా దగ్ధమైంది. పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. కారు ఇంజన్ ప్రాంతంలో వయర్లు రాసుకోవడంతో పుట్టి మంటే పెద్ద ప్రమాదానికి కారణమైనట్లు తెలుస్తోంది.

ప్రియురాలికి పెళ్లి... ప్రియుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : ప్రియురాలికి పెళ్లి జరుగుతుంటే ఆ తంతు చూడలేక, ప్రియుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చంద్రగిరి మండలం రెడ్డివారిపల్లెలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.... చంద్రగిరి మండలం రెడ్డివారి పల్లికి చెందిన చంగమ్మ, మునిరత్నం కుమారుడు మురళీమోహన్ బాబు (37) లగేజీ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్నాడు. ఇతను అదే గ్రామానికి చెందిన ఓ యువతి (30) ప్రేమించుకున్నారు. కానీ యువతకి తల్లిదండ్రులు వేరే వ్యక్తితో పెళ్లి చేశారు. తన ప్రియురాలికి పెళ్లి జరిగిందని విషయం తెలియగానే మురళీ మోహన్ బాబు మనస్థాపానికి గుర్రై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ కుటుంబ సభ్యులు గుండె నొప్పితో చనిపోయారని, ప్రేమ వ్యవహారం ఏమీ లేదని అంటున్నారు. పోలీసులను వివరణ అడగగా ఎలాంటి ఫిర్యాదూ అందలేదని తెలిపారు. రెడ్డివారిపల్లె యువకుడు మతి చెందడంతో విషాదఛాయలు అలముకున్నాయి.

11న ఆరో తరగతి ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: స్థానిక ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరవ తరగతిలో అడ్మిషన్ కోసం జూన్ 11వ తేదీన విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించనునట్లు కళాశాల ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకొని తీసుకురావాలన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు 11వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల లోపు పరీక్ష హాలుకు చేరుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

IN THE COURT OF THE Ist ADDITIONAL JUNIOR CIVIL JUDGE,CHITTOOR
E.A.No. 13 of 2021
E.P.No. 45 of 2019
O.S.No. 745 of 2018

Between
P.Lakshmana Chetty(Died) repy his L.R P.Gajalakshmi residing at D.No.15-2812/1, Bharath Nagar,1st Cross, Greamspet, Chittoor, Chittoor District **...Petitioner/Decree Holder**
And:
V.L.N.Manjula ...Respondent/Judgment Debtor

NOTICE TO THE RESPONDENT/JUDGMENT DEBTOR

To
V.L.N.Manjula, W/o M.Nagaraja,
Teacher, M.P.P.School,N.Koturu Village, Bangalupalyam Mandal,Chittoor District and Residing at Door No.15-2810/1,Bharat Nagar, 1st Cross, Greamspet,Chittooor,Chittoor District.

Please take notice that the Petitioner have filed above application to recognize her as legal representative of deceased P.Lakshmana Chetty, the Decree Holder and to add her as the 2nd Decree Holder in the above E.P.No.45 of 2019 in the suit O.S.No.745 of 2018. The said application stands posted to 30.06.2023 for your appearance before the above said Ist Additional Junior Civil Judges's court, Chittoor. please attend before the above said court on **30.06.2023 at 10.30 A.M** either in person or through your counsel and file your objections, if any failing which the matter will be decided exparte.

M.B.HEMACHANDRA
Advocate for Petitioner
Place :Chittoor, Date : 08.06.2023